# TELUGU (FIRST LANGUAGE)

## First Unit Test

Full Marks : 40

**I.** ఈ క్రింది ప్రశ్నలలో ఏవైన రెండింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 2 = 14$

1. జరిత మాతృ హృదయాన్ని వివరించుము.
2. 'ఇట్లు పాఱవైచితె మిన్నులు పడ్డచోట' అని ప్రవరుడు ఎందుకు చింతించాడు ?
3. బొండుమల్లెలు కథానిక ద్వారా రచయిత ఏం చెప్పదలచుకున్నాడు ?
4. 'అంపకాలు' పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయుము..

**II.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $8 \times 1 = 8$

1. బిలము సొచ్చితిమేని నం దెలుక చంపు
   నింద యుండితిమేనిఁ దా నేర్చు నగ్ని
   యెలుకచేఁ జచ్చుకంటె నీ జ్వలనశిఖలఁ
   గ్రాగి పుణ్యలోకంబులఁ గాంతు మేము
3. పసులకు నొడ్డిన వలయై,
   మసఁగిన యవ్వాన పశు సమాజము నెల్లన్
   బసగరగొని యంతటఁ బో
   క సమస్త ప్రాణి బాధకంబై పేర్చెన్

**III.** ఈ క్రింది వానిలో ఏదైనా ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $4 \times 1 = 4$

1. నాతో ఇన్ని బేరాలు లేవు.
2. చిట్టాం మళ్ళీ బావురుమన్నది.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $4 \times 1 = 4$

1. వరలక్ష్మమ్మ విద్యాభ్యాసం గూర్చి రాయండి.
2. స్త్రీ హితైషిణీ మండలి ద్వారా వరలక్ష్మమ్మ స్త్రీలకు చేసిన సేవను వివరించుము.

**V.** క్రింది మాటలలో మూడింటికి విడదీసి, సంధి నామములను వ్రాయుము. $3 \times 1 = 3$

1. ప్రళయాగ్ని 2. ఇతరేతర 3. అతడట్లు 4. ఘటుకురాలు 5. చిట్టికెందుకో

**VI.** క్రింది మాటలలో మూడింటికి విగ్రహవాక్యములు, సమాస నామములను వ్రాయుము. $3 \times 1 = 3$

1. గుణహీనుడు 2. గోపనివహము 3. ఘోరవనము 4. తల్లీపిల్లలు 5. ఏడుగంటలు

*Sample–2*

## First Unit Test

Full Marks : 40

**I.** ఈ క్రింది ప్రశ్నలలో ఏవైన రెండింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 2 = 14$

1. మహా వర్షం విస్తరించిన విధానాన్ని కవి ఎట్లా వర్ణించాడు ?
2. హిమాలయ పర్వతాన్ని గురించి ప్రవరుడు ఏమనుకున్నాడు ?
3. దోపిడీ గురించి రచయిత యెలా ఆలోచించాడు ?
4. రచయిత చిత్రించిన "అంపకాలు" పాఠంలోని చిట్టి మనస్తత్వాన్ని తెల్పుము.

**II.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $8 \times 1 = 8$

1. వీరలఁ దోడ్కొని పోవఁగ
నేరను బాలకులఁ బెట్టి నిర్దయ బుద్ధిన్
వీరల తండ్రి క్రియం జన
నేరను విధికృతము గడవనేరఁగ లావే.

3. ఎక్కడి యరుణాస్పదపుర ?
మెక్కడి తుహినాద్రి ? క్రొవ్వి యే రా దఁ దగునే ?
యక్కట! మును సనుదెంచిన
దిక్కిది యని యెఱుఁగ, వెడలు తెరువెయ్యదియో ?

**III.** ఈ క్రింది వానిలో ఏదైనా ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $4 \times 1 = 4$

1. అంత విచిత్రంగా ఉంటాయి మన సంబంధ బాంధవ్యాలు.
2. అందరూ ఒక్కసారిగా మాట్లాడుతున్నారు.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $8 \times 1 = 8$

1. వరలక్ష్మమ్మ రచనల గురించి వివరించుము.
2. మహిళా సభలలో వరలక్ష్మమ్మ నిర్వహించిన పాత్ర ఎట్టిది ?

**V.** క్రింది మాటలలో మూడింటికి విడదీసి, సంధి నామములను వ్రాయుము. $3 \times 1 = 3$

1. పరమానందం 2. భువనైక 3. కౌతుకోద్ధతి 4. భానూదయం 5. దుఃఖమంతా

**VI.** క్రింది మాటలలో మూడింటికి విగ్రహవాక్యములు, సమాస నామములను వ్రాయుము. $3 \times 1 = 3$

1. అగ్నిభయం 2. పశుసమాజం 3. అసాధ్యం 4. మల్లెకుదపలు 5. తగని భయం

*Sample–1*

## Second Unit Test

Full Marks : 50

**I.** ఈ క్రింది ప్రశ్నలలో ఏవైన రెండింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 2 = 14$

1. 'గీతాంజలి' కవితలోని సారాంశాన్ని మీ మాటలలో వ్రాయండి.
2. కవి చీకట్లను ఏయే వస్తువులతో పోల్చాడు ? చీకట్లు దీపాలను ఏ విధంగా ఆర్పుతాయి?
3. 'కృష్ణ తులాభారం' నాటక ప్రదర్శనలో ఏర్పడ్డ రసాభాస పరిస్థితిలో స్థానం నరసింహారావు చూపిన సమయస్ఫూర్తి ఎటువంటిది ?
4. అంబేద్కర్ ఆవేశ పరత్వానికి, సంకల్ప బలానికి కారణాలేమిటి ?

**II.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థ, తాత్పర్యములను వ్రాయుము. $8 \times 1 = 8$

1. వెండి కొండపయిన్ మబ్బు విధముఁ దోచి
చంద్రకేదారమున లేడిచాయ తిరిగి
ఆదిశేషునిపై విష్ణువై శయించి
చీకటులు కూర్చె నందమ్ము లోకమునకు

2. వెచ్చదము లేని వెఱ్ఱి దీపమ్ముల
పెట్ట దలచె దేల పిచ్చి దాన ?
వర్షధార వోలె వచ్చు చీకట్లలో
మట్టి దివ్వె నిలుచు మాట కల్ల

**III.** ఈ క్రింది వానిలో ఏదైనా ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $4 \times 1 = 4$

1. భాగ్యాయత్త మతః పరం నఖలు తద్వాచ్యం
2. స్వయం కృషి, ఆత్మ విశ్వాసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $8 \times 1 = 8$

1. జీవరసాయన శాస్త్రంలో డా॥ సుబ్బారావు కృషిని తెల్పుము.
2. అంతర్జాతీయ స్థాయిలో మల్లేశ్వరి నెలకొల్పిన రికార్డులను తెల్పుము.

**V.** క్రింది మాటలలో నాలుగింటికి విడదీసి, సంధి నామములను వ్రాయుము. $4 \times 1 = 4$

1. చతురోక్తులు 2. ముందడుగు 3. స్వరూపౌచిత్యము 4. నవాషాడము 5. సభ్యులంతా

**VI.** క్రింది మాటలలో నాలుగింటికి విగ్రహవాక్యములు, సమాస నామములను వ్రాయుము. $4 \times 1 = 4$

1. విద్యావృద్ధులు 2. హరిశ్చంద్ర నాటకం 3. సంస్కృతి సౌరభాలు 4. నల్లకల్వలు 5. విశాల సముద్రం

**VII.** ఉపమాలంకారము ( లేదా ) ఉత్ప్రేక్షాలంకారమును లక్ష్య లక్షణ సహితముగా వ్రాయుము. $4 \times 1 = 4$

**VIII.** క్రింది పద్యపాదమును గణ విభజనచేసి, యతి ప్రాసలను గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపుము. 4

" ఇది ప్రళయాగ్నివోలె దెసలెల్లను గప్పగ విస్ఫులింగముల్ "

*Sample–2*

## Second Unit Test

Full Marks : 50

**I.** ఈ క్రింది ప్రశ్నలలో ఏవైన రెండింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 2 = 14$

1. 'గీతాంజలి' కవిత ద్వారా కవి అందించిన సందేశం ఏమిటి ?
2. వదరుబోతు, సాక్షి వ్యాసాల తారతమ్యాన్ని వివరించుము.
3. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ? చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని కూర్చాయి? ఇరుల కన్న అందమెక్కడా కానరాదని కవి ఎందుకన్నాడు ?
4. అంబేద్కర్‌లోని పఠనాభిలాషను, పుస్తక సేకరణాభిలాషను వివరించుము.

**II.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థ, తాత్పర్యములను వ్రాయుము. $8 \times 1 = 8$

1. ఇరులకన్న అంద మెచట కానగరాదు
   ఇరులె సౌఖ్యములకు దరులు సుమ్ము
   ఇరులు లేనినాడు నరులు కానగరారు
   నరులు లేనినాడు ధరణి లేదు
2. గాళినాల్క మీది కంటకమ్ములలోన
   చిక్కుకొన్నయట్టి చిన్న పురుగు
   అంధకారమందు ఆటాడుదీపంబు
   మరు నిముసమునందు మడియగలదు.

**III.** ఈ క్రింది వానిలో ఏదైనా ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $4 \times 1 = 4$

1. అన్ని పనులకు అదే ఆధారము.
2. జనం ఘొల్లున నవ్వుతున్నారు.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $8 \times 1 = 8$

1. సుబ్బారావు వ్యక్తిత్వ విశిష్టతను వ్రాయుము.
2. కరణం మల్లేశ్వరి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయుము.

**V.** క్రింది మాటలలో నాలుగింటికి విడదీసి, సంధి నామములను వ్రాయుము. $4 \times 1 = 4$

1. కథానుగుణ్యం 2. ఏకైక 3. అచ్చోట 4. తామొక్కరు 5. అత్యద్భుతం

**VI.** క్రింది మాటలలో నాలుగింటికి విగ్రహవాక్యములు, సమాస నామములను వ్రాయుము. $4 \times 1 = 4$

1. త్రికరణాలు 2. ధనుర్బాణములు 3. కొత్త అర్థాలు 4. హరినీల కాంతులు
5. మృత్యు భయంకరం

**VII.** రూపకాలంకారము ( లేదా ) అర్థాంతర న్యాసాలంకారమును లక్ష్య లక్షణ సహితముగా వ్రాయుము. $4 \times 1 = 4$

**VIII.** క్రింది పద్యపాదమును గణ విభజనచేసి, యతి ప్రాసలను గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపుము. 4

" కులిశ నిపాత దాహమున గొన్ని నశింపఁ బ్రచండ వాయువుల్ "

*Sample - 1*

## Telugu Language

# Selection Test

Time : 3 Hours 15 Minutes — Full Marks : 90

**I.** ఈ క్రింది ప్రశ్నలలో నాలుగింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 4 = 28$

1. 'గీతాంజలి' కవితలోని సారాంశమును రాయండి.
2. జరిత దుఃఖానికి కారణం ఏమిటి ? జరితారి బిలంలో ప్రవేశించుటకు ఎందుకు నిరాకరించాడు?
3. మహా వర్షం విస్తరించిన విధానాన్ని కవి ఎట్లా వర్ణించాడు ?
4. బొండుమల్లెలు కథానిక ద్వారా రచయిత ఏం చెప్పదలచుకున్నాడు ?
5. హరిశ్చంద్ర నాటకంలో చోరగుడి హనుమంతరావు చూపిన సమయస్ఫూర్తి ఎటువంటిది?
6. అంబేద్కర్‌లోని పఠనాభిలాషను, పుస్తక సేకరణాభిలాషను వివరించండి.

**II.** ఈ క్రింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $1 \times 8 = 8$

1. అనుచుఁ గ్రమ్మఱువేళ నీహారవారి
   బెరసి తత్పాదలేపంబు గరఁగి పోయెఁ
   గరఁగి పోవుట యెఱుఁగఁ డద్ధరణిసురుడు
   దైవకృతమున కిల నసాధ్యంబు గలదె!

3. వెండి కొండపయిన్ మబ్బు విధముఁ దోచి
   చంద్రకేదారమున లేడిచాయ తిరిగి
   ఆదిశేషునిపై విష్ణువై శయించి
   చీకటులు కూర్చె నందమ్ము లోకమునకు

**III.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వివరణలు రాయుము. $4 \times 2 = 8$

1. వీరు పొమ్మనువారు కారు, పొగ బెట్టువారు.
2. అంత చిత్రంగా ఉంటాయి మన సంబంధ బాంధవ్యాలు.
3. స్వయంకృషి, ఆత్మవిశ్వాసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు
4. "ధనుర్బాణ పాణినై నీ చెంత నేనుంటిని కదా, నీకేల భయము"

**IV.** ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రతిపదార్థ, తాత్పర్యములను వ్రాయుము. $1 \times 8 = 8$

1. ఇరులె కురులయి ఝురులయి పరుగులెత్తి
   ఇరులె కరులయి హరులయి ఇంపునింపి
   ఇరులె విరులయి సరులయి ధరణినిండి
   ఇరులె నరులకు మరులు కల్పించుగాత

2. తనయుల నజాత పక్షుల
   ననలశిఖాభీతి చంచలాత్ముల నెటయుం
   జననేరని బాలకులను
   జననియు వీక్షించి శోకసంతాపితయై

**V.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $8 \times 1 = 8$

1. వరలక్ష్మమ్మ విద్యాభ్యాసం గూర్చి రాయండి.
2. లక్ష్య సాధనలో డా॥ యల్లాప్రగడ సుబ్బారావు సాధించిన విజయాలను విశదీకరించండి.

**VI.** క్రింద నీయబడిన ఆంగ్ల వాక్యములను తెలుగులోనికి అనువదించుము. 10

Trees are very helpful friends to mankind. They give us shade in scorching summer days. They give us fruit to eat. We get flowers from them. We can build our shelter with timber given by trees. Its branches can be used as fuel. We use wood to make our furniture. Besides, trees supply oxygen to the air. They bring rain and make our environment healthy and soothing. Indiscriminate filling of trees may lead us to extinction.

**VII.** (అ) క్రింది పదములలో మూడింటికి విడదీసి, సంధి నామములను రాయుము. $1 \times 3 = 3$

1. మల్లెలమ్మి 2. చిగురుటాకు 3. ఏకైక 4. అమ్మేఘ చయంబులు
5. సంపన్నురాలు

(ఆ) ఈ క్రింది పదములలో మూడింటికి విగ్రహ వాక్యములు వ్రాసి, సమాస నామములను తెలుపుము. $1 \times 3 = 3$

1. విశాల సముద్రం 2. తల్లీపిల్లలు 3. అభయము 4. ఐదు నిముషాలు
5. గోవర్ధనాద్రి

**VIII.** (అ) ఈ క్రింది వానిలో ఒకదానికి ఉదాహరణలతో వివరింపుము. $1 \times 3 = 3$

1. పుంప్వాదేశసంధి 2. వృద్ధి సంధి

(ఆ) ఈ క్రింది వానిలో ఒకదానికి ఉదాహరణలతో వివరింపుము. $1 \times 3 = 3$

1. అవ్యయీభావ సమాసము 2. బహువ్రీహి సమాసము

**IX.** (అ) ఉత్ప్రేక్ష లేదా శ్లేషాలంకారమును లక్ష్య లక్షణ సహితముగా వ్రాయుము. 4

(ఆ) క్రింది పద్యపాదమునకు గురు లఘువులు గుర్తించి, గణ విభజనచేసి, యతి ప్రాసలను గుర్తించి, అది ఏ పద్యపాదమో రాయుము. 4

" ఇది కల్పాంతమొ యమ్మహోగ్రసలిలం బేకార్ణవాకారమై "

[ ఈ క్రింది ప్రశ్న కేవలం For External Candidates కు మాత్రమే ]

**X.** ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్రాయుము. 10

1. విద్యార్థులు - రాజకీయములు
2. నేటి విద్యా విధానములో కంప్యూటర్ల ఆవశ్యకత
3. వాతావరణ కాలుష్యం - పరిష్కార మార్గాలు

*Sample–2*

## Telugu Language

# Selection Test

Time : 3 Hours 15 Minutes      Full Marks : 90

**I.** ఈ క్రింది ప్రశ్నలలో నాలుగింటికి సరియైన సమాధానములు వ్రాయుము. $7 \times 4 = 28$

1. 'ఇట్లు పాఱవైచితె మిన్నులు పడ్డచోట' అని ప్రవరుడు ఎందుకు చింతించాడు ?
2. జరిత మాతృవేదనను వివరించండి.
3. 'తామసి' పాఠ్యభాగ సారాంశాన్ని వర్ణించండి.
4. రచయిత చిత్రించిన ' అంపకాలు ' పాఠంలోని చిట్టి మనస్తత్వాన్ని తెల్పండి.
5. అంబేద్కర్‌లోని పఠనాభిలాషను, పుస్తక సేకరణాభిలాషను వివరించండి.
6. వదరుబోతు, సాక్షి వ్యాసాల తారతమ్యమును వివరించండి.

**II.** ఈ క్రింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్యను వ్రాయుము. $8 \times 1 = 8$

1. ఒప్పి యుద్ధురస్థూల పయోధరములు,
దెసలకడపటఁ బొడమి యాకసముమూసి
మెఱుఁగు జోతులుచూడ్కికి మిక్కుటముగఁ
నొదవెఁ బిడుగులు రాలును నుప్పతిల్లె

3. నలుగురు నాలుగు వేద
మ్ముల మంత్రములొప్ప బ్రాహ్మముఖములు వోలెన్
వెలయంగ సంస్తుతించుచు
నలఘులు మా కభయమభయ మనిరయ్యనలున్

**III.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వివరణలు రాయుము. $4 \times 2 = 8$

1. అంత చిత్రంగా ఉంటాయి మన సంబంధ బాంధవ్యాలు.
2. ఏమిరా! నీవూ మగవాడివేనా ? ఔనా కాదా ?
3. ఏ మనిషీ ప్రేమకూ ద్వేషానికీ అతీతుడు కాడు.
4. అతనికి ఈ ప్రేమను నమ్మాలో, నమ్మరాదో తెలీలేదు.

**IV.** ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రతిపదార్థ, తాత్పర్యములను వ్రాయుము. $8 \times 1 = 8$

1. అతిథి సంతర్పణంబు లే మయ్యె నొక్కొ
యగ్ను లే మయ్యె నొక్కొ, నిత్యంబు లైన
కృత్యములఁ బాపి దైవంబ! కినుక నిట్లు
పాఱ వైచితె ? మిన్నులు పడ్డచోట

2. గాళినాల్క మీది కంటకమ్ములలోన
చిక్కుకొన్నయట్టి చిన్న పురుగు
అంధకారమందు ఆటాడుదీపంబు
మరు నిముసమునందు మడియగలదు.

**V.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సరియైన సమాధానం వ్రాయుము. $8 \times 1 = 8$

1. కరణం మల్లేశ్వరి బాల్యం, విద్యాభ్యాసం గురించి వ్రాయుము.
2. జీవరసాయన శాస్త్రంలో డా॥ సుబ్బారావు కృషిని తెల్పుము.

**VI.** క్రింద నీయబడిన ఆంగ్ల వాక్యములను తెలుగులోనికి అనువదించుము. 10

Man is a social animal. He belongs to a society. He cannot live in complete isolation from the community life. Whatever his vocation or work may be, it is bound to have a link with other people who together form a society. Students must realise the importance of the relationship between an individual and the society. Men and women of all ages and professions should do their best to serve the society..

**VII.** (అ) క్రింది పదములలో మూడింటికి విడదీసి, సంధి నామములను రాయుము. $1 \times 3 = 3$

1. ఏకైక 2. అత్యద్భుతం 3. ఇదంతా 4. కవీంద్రము 5. అవ్విధంబు

(ఆ) ఈ క్రింది పదములలో మూడింటికి విగ్రహ వాక్యములు వ్రాసి, సమాస నామములను తెలుపుము. $1 \times 3 = 3$

1. పురుషోత్తముడు 2. పద్మనాభుడు 3. వర్షధార 4. మూడు వందలు
5. ఉత్సాహోద్రేకములు

**VIII.** (అ) ఈ క్రింది వానిలో ఒకదానికి ఉదాహరణలతో వివరింపుము. $1 \times 3 = 3$

1. ద్విరుక్త టకార సంధి 2. అనునాసిక సంధి

(ఆ) ఈ క్రింది వానిలో ఒకదానికి ఉదాహరణలతో వివరింపుము. $1 \times 3 = 3$

1. సంభావనా పూర్వపద కర్మధారయ సమాసం 2. ద్వంద్వ సమాసము

**IX.** (అ) రూపకాలంకారం లేదా శ్లేషాలంకారమును లక్ష్య లక్షణ సహితముగా వ్రాయుము. 4

(ఆ) క్రింది పద్యపాదమునకు గురు లఘువులు గుర్తించి, గణ విభజనచేసి, యతి ప్రాసలను గుర్తించి, అది ఏ పద్యపాదమో రాయుము. 4

" లోకంబియ్యది చీకటింటి పరదాలో డాగు మృత్పిండ ; మిం "

[ ఈ క్రింది ప్రశ్న కేవలం For External Candidates కు మాత్రమే ]

**X.** ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి వ్రాయుము. 10

1. వరకట్న దురాచారం - సమస్యలు
2. విద్యార్థులు - క్రమశిక్షణ
3. కంప్యూటర్ విద్యపై నీయొక్క అభిప్రాయం